# 28వ అధ్యాయము

# దేవుని నిత్య ప్రణాళిక

ఎందుకు దేవుడు మనలను సృజించెను? ఆది నుండి దేవునికి మన విషయమై ఏదైనా ఒక గురి ఒక లక్ష్యము కలిగియుండెనా? మనుష్యులందరు ఆయనకు వ్యతిరేకముగా తిరుగుబాటు చేయుదురని ఆయనకు తెలియదా, అలాగు తిరుగు బాటు చేయుట వలన కలుగు దుష్ట పరిణామము ఆయనకు తెలియకుండునా? అప్పటి నుండి మనుష్యులు ఎదుర్కొనిన శ్రమ, బాధ, దు:ఖము మానవాళి పొందినది ఆయన ఎరుగకుండునా? కనుక మనుష్యులను ఎందుకు దేవుడు సృజించెను?

బైబిలు ఈ ప్రశ్నలకు మనకు ప్రత్యుత్తరము ఇచ్చుచున్నది. ఆదాము హవ్వలను దేవుడు సృజించక మునుపే పాపము వలన మనుష్యులందరు దాని దుష్ట ప్రభావములో పడిపోవుదురని దేవునికి తెలియదా? పతనమైపోయిన మానవజాతిని విమోచించి వారిని రక్షించుటకు యేసునందు, యేసు ద్వారా ఒక ప్రణాళికను దేవుడు ఇంతకు ముందుగానే సిద్ధపరచి ఉంచెను. దేవుడు అనాదికాల ప్రణాళిక సృష్టికి పూర్వమే ఉండినట్లు పౌలు వ్రాసెను,

> మన క్రియలను బట్టికాక ***తన స్వకీయ సంకల్పమును బట్టియు అనాది కాలముననే క్రీస్తు యేసునందు మనకు అనుగ్రహింపబడినదనియు క్రీస్తు యేసను మనరక్షకుని ప్రత్యక్షత వలన బయలుపరచబడినదియునైన తన కృపను బట్టియు***, మనలను రక్షించి పరిశుద్ధమైన పిలుపుతో ఆయన మనలను పిలిచెను (2తిమోతి 1:9).

***నిత్యత్వము మొదలుకొని*** క్రీస్తు యేసునందు దేవుడు మనకు కృప అనుగ్రహించెను. యుగములకు పూర్వమే యేసుక్రీస్తు బలిఅర్పణకు మరణమును ఆయన ముందుగానే సిద్ధపరచి మనకు దానిని తెలియజేసెను. పౌలు ఎఫెసీ పత్రికలో కూడా ఈలాగు వ్రాసెను:

> దేవుడు మన ప్రభువైన క్రీస్తుయేసునందు చేసిన నిత్య సంకల్పము చొప్పున (ఎఫెసీ 3:11).

సిలువపై యేసు మరణించుట ఏదో జరిగిపోయిన తర్వాత ఆలోచన కాదు దేవుడు భవిష్యత్తులో ఏమిజరుగునో చూడక హడావుడిగా చేసిన ఒక ప్రణాళిక కాదు.

అనాది కాలమునుండి మనకు కృప అనుగ్రహించుటకుగాను దేవుడు ఒక నిత్య ఉద్దేశ్యముతో ఒకప్రణాళికను ఏర్పాటు చేసెను. అనాది కాలమునుండియే ఈ రక్షణ కృపను ఎవరెవరు పొందుదురో వారిని ఆయన ముందుగానే ఎరిగియున్నాడు. ఆయన గ్రంథమందు వారి పేరులతో సహా ఆయన వ్రాసి ఉంచెను:

> భూనివాసులందరును, అనగా జగదుత్పత్తి మొదలుకొని

వధింపబడియున్న గొఱ్ఱెపిల్ల యొక్క ***జీవగ్రంథమందు ఎవరి పేరు వ్రాయబడలేదో వారు*** ఆ మృగమునకు నమస్కారము చేయుదురు (ప్రకటన 13:8).

ఆదాము పడిపోవుట ఆకస్మికముగా దేవునిని ఆశ్చర్యపరచిన విషయమేమి కాదు. అలాగుననే నీవును, నేనును పాపములో పడిపోవుటయు దేవుని ఆశ్చర్య పరిచే విషయమేమి కాదు. మనము పాపము చేయుదుమని దేవునికి తెలియును, ఆ పాపముల విషయమై ఎవరెవరు పశ్చాత్తాపపడి ప్రభువైన యేసు నందు విశ్వాసముంచుదురో అదికూడా ఆయనకు తెలియును.

## ఒక ప్రశ్న

దేవుని భవిష్యత్ జ్ఞానములో కొందరు యేసును నమ్ముదురనియు, కొందరు యేసును తిరస్కరించుదురనియు ఎరిగి యుండుయు ఆయన తిరస్కరించిన వారిని ఎందుకు సృజించెను? ఎవరైతే తమ పాపముల విషయమై పశ్చాత్తాపపడి యేసునందు విశ్వాసముంచి ఆయనను అంగీకరించుదురో అటువంటి ప్రజలనే ఆయన సృజించి ఉండవచ్చును కదా?

ఈ పై ప్రశ్నకు జవాబు కొంచెము కష్టతరమైనదే గాని అసాధ్యమైనది కాదు.

మొదట మనము గ్రహించ వలసినది ఏమనగా దేవుడు మనలను చిత్త స్వాతంత్ర్యముతో సృజించెను. అనగా మనము దేవుని సేవించెదమో సేవింపకుందుమో అనునది మనకు మనము తీర్మానము చేసుకొనగలిగిన స్వేచ్ఛ ఆధిక్యత దేవుడు మనకు అనుగ్రహించి యున్నాడు. మనము విధేయులగుట గాని, అవిధేయులగుట గాని పశ్చాత్తాప్తులగుటగాని, పశ్తాత్తాపము పడకపోవుట గాని మనము నిర్ణయించుకున్నవే కాని దేవుని నిర్ణయాలు కావు. అది కేవలము పూర్తిగా మన ఇష్టమునకు స్వేచ్ఛగా విడిచిపెట్టబడినది.

అది ఇట్లుండగ మనలో ప్రతి ఒక్కరమును మన చిత్త స్వాతంత్ర్యమును లేక స్వేచ్ఛను ఎట్లు వినియోగించుకున్నామో పరీక్షింపబడుదుము. దేవుని భవిష్యత్ జ్ఞానములో మనమేమి కోరుకొందుమో చేయుదుమో దేవునికి తెలియును. ***మనము ఎప్పుడెప్పుడు ఏయే సందర్భములో ఏయే కాలములో ఏమి చేయుదువో కూడా ఆయన భవిష్యద్ జ్ఞానమునకు తెలియును.***

ఉదాహరణకు బంతి ఆట ఆడునప్పుడు ఆ ఆట ఆడకమునుపే ఎవ్వరు గెలుతురో ఎవ్వరు ఓడిపోవుదురో కూడా దేవునికి తెలియును. భవిష్యత్ జ్ఞానము తెలిసిన దేవునికి తెలిసినంత మాత్రమున కాలిబంతి ఆటలు ఆడుచూనే ఉందురు. ఒకవేళ కాలి బంతి ఆటలు ఆడకపోయినచో దేవునికి ఏమి తెలియదు.

అదేవిధంగా నైతిక విషయములలో జీవిత నిర్ణయములను స్వేచ్ఛగా తీసుకొనిన వారిని గూర్చి దేవుని భవిష్యత్ జ్ఞానమునకు తెలియును. స్వేచ్ఛగా నైతిక విషయములలో తీర్మానము చేసుకొను వారికి తమ సొంత ఇష్టము మీద ఆధారపడి నిర్ణయములు చేసుకొనుటకు అవకాశమియ్యబడినది. వారు అట్టి అవకాశములు తీసుకొనుచూనే యుందురు. అయితే వారి నిర్ణయముల మంచి చెడులు పరీక్షింపబడును. అందువలననే దేవుడు ఎవరు తమ పాపముల

విషయమై పశ్చాత్తాపము చెందుదురో ఎవరు యేసును నమ్మియుందురో దేవుడు మాత్రమే తెలుసుకొనును. గనుక ఆయన మనష్యులందరిని సమానముగానే సృజించెను.

## మరి యొక ప్రశ్న

ఒకవేళ దేవుడు తనకు విధేయులగు మనుష్యులనే కోరుకొనునట్లయితే మనష్యులందరికి స్వేచ్ఛా స్వాతంత్ర్యములు గల ఇష్టమును లేక చిత్తమును ఇచ్చి ఎందుకు సృజించవలెను. ఎల్లప్పుడు దేవునికి విధేయులగు మనుష్యులనే సృజించి యుండవచ్చును గదా. అట్టివారు మరమనుషులు (రోబోట్స్) గానే ఉందురు గాని స్వేచ్ఛా స్వాతంత్ర్యములు గల మనుసులుగా ఉండనేరరు.

ప్రత్యుత్తరముగా మనము గ్రహించవలసినది దేవుడు మన తండ్రియై యున్నాడు. మనతో ఆయన తండ్రి బిడ్డల సంబంధము కలిగి యుండవలెనని కోరుచున్నాడు. మరమనుషులతో దేవుడు తండ్రి బిడ్డల సంబంధము కలిగి యుండ లేడు. తన్ను వారు హృదయ పూర్వకముగా ప్రేమించి తండ్రిగా తనతో సంబంధము కలిగి ఒక నిత్య కుటుంబములో దేవుని బిడ్డలుగా వారు తమ ఇష్టపూర్వకముగా తన్ను అంగీకరించవలెనని దేవుడు కోరుచున్నాడు. లేఖన వాక్యముల ప్రకారము దేవుని యొక్క నిత్య ప్రణాళిక ఆయన ముందుగానే యోచించి ఉన్నాడు.

తన ప్రియుని యందు తాను ఉచితముగా మనకు అనుగ్రహించిన తన కృప మహిమకు కీర్తి కలుగునట్లు తన చిత్త ప్రకారమైన దయాసంకల్పము చొప్పున యేసు క్రీస్తు ద్వారా తన ***కుమారులనుగా స్వీకరించుటకు*** మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకొని మనము తన యెదుట నిర్ధోషులముగా ఉండవలెనని... ప్రేమచేత క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను (ఎఫెసీ 1:4-6). రోబట్స్ వలన దేవునికి ఎంత సంతోషము కలుగజేయునో నీవు గ్రహించ వలనంటే నీ చేతిలో ఒక ఆటబొమ్మను పెట్టుకొని అది నిన్ను ప్రేమించుచున్నానని చెప్పగలదా ఆవిధముగా నీవు సంతోషము పొందగలవా? ఏమాత్రమును ప్రేమ యొక్క వెచ్చదనము సంతోషము నీ హృదయమునకు కలుగదు. నీవు ఆ ఆటబొమ్మలో ఏ మాటను అమర్చి ఉంచినావో దానికి కీ ఇచ్చినప్పుడు అవే మాటలు పలుకును. అంతేగాని ఆ ఆట బొమ్మ నిజముగా నిన్ను ప్రేమించ లేదు.

చిత్తస్వాతంత్ర్యము లేక స్వేచ్ఛ గలిగిన ఒకరు తన ప్రేమను అయిచ్ఛికముగా మనకు తెలియపరిచినప్పుడు మనకు ఎంతో సంతోషము కలుగును, అట్టివారి ప్రేమ అభిమానము, ఆప్యాయత మనకెంతో ప్రత్యేకమై విశిష్టమైనదగును. ఈ ఆట బొమ్మలు, రోబట్స్ ప్రేమను గూర్చి వాటికేమియు తెలియదు. తమ కొరకు ఏమి నిర్ణయము తీసుకొనవలయునో అది వాటికి తెలియదు.

తమ పూర్ణ హృదయములతో దేవుని ప్రేమించి ఆయనను సేవించుటకు ఎవరు తీర్మానించుకుందురో వారు దేవుని బిడ్డలుగా దేవుని కుటుంబములో ఉండవలెనని దేవుడు కోరుచున్నాడు, అందువలన అయిచ్ఛికముగా నైతిక విషయములలో స్వేచ్ఛ కలిగియుండు

వారిగా దేవుడు మనుష్యులను సృజించుచున్నాడు. దేవునిని ప్రేమించుటలో వారి ఇష్టపూర్వకమైన తీర్మానము వలన వారు ఎట్టి విధమైన సమస్యలు కష్టాలు ఎదుర్కొన వలసి వచ్చునో పూర్తిగా తెలిసి ఆయనను సేవించుటకు అంగీకరించువారు లేక తెలిసియుండియు ఆయనను అంగీకరించని వారు తమ చిత్త స్వేచ్ఛను వారు ఉపయోగించుకొనవచ్చును. నైతిక విషయములలో స్వేచ్ఛగా ఇష్టపూర్వకముగా తీర్మానములు చేసుకొను వారు తమ జీవిత కాలమంతయు దేవునిని విసర్జించి తృణీకరించు వారిని త్రోసివేయు వారిని దేవుడు తన్ను ఎన్నో విధములుగా బయలు పరచుకొనుటకును వారిని తమ యొద్దకు ఆకర్షించుకొనుటకును ఈ సృష్టిలో సృజించబడిన వాటన్నిటి ద్వారాను దేవుడు మాట్లాడుట ద్వారాను, సువార్త ప్రకటన ద్వారాను ఆయన ఇంకను వారిని పిలుచుచునే ఉన్నారు. తాము ఇష్టపూర్వకముగా దేవునిని విసర్జించుటకు చేసుకొనిన తీర్మానమును బట్టి వారు నిత్య తీర్పు క్రిందికి వచ్చి నిత్య శిక్షకు పాత్రులై దేవుని మహోగ్రత క్రింద ఉండవలసిన వారై యుందురు.

నరకములోనికి త్రోయబడిన ఏ వ్యక్తియైనను దేవుని వైపు తన వ్రేలిని చూపించి దేవుడు నా పట్ల అన్యాయము చేసియున్నాడని వాస్తవముగా నిందారోపణ చేయుటకు ఆస్కారమే లేదు. ఎందుకనగా వారి పాపముల యొక్క నిత్య శిక్ష నుండి తప్పించబడి రక్షణ నొందునట్లు దేవుడు వారికి ఒక రక్షణ మార్గమును ఏర్పరచెను. మనుష్యులందరును రక్షింపబడవలెనని దేవుడు కోరుచున్నాడు. ఏవ్యక్తియైనను తన కొరకు తానే నిశ్చయము లేక తీర్మానము చేసుకొనవలసి యున్నాడు (1 తిమోతి 2:4; 2 పేతురు 3:9 చూడుము).

## పూర్వ నిర్ణయమును గూర్చి బైబిలు బోధించుచున్నది

దేవుడు మనలను ముందుగానే తన కొరకు ఏర్పరచుకొనియున్నాడు అను దానిని గూర్చి నూతన నిబంధన లేఖన వాక్యములు మాట్లాడుచున్నవి. ఈ జగత్తు పునాది వేయక మునుపే ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెనా?

దేవుడు కొందరు రక్షణ పొందునట్లును, కొందరు నిత్య శిక్ష పొందునట్లును ముందుగానే నిర్ణయించి ఉన్నాడు. ఆ మనుష్యులు ఏమి చేసియుండిరో దాని మీద ఆధారపడి మాత్రము కాదు. కొందరు దురదృష్టకరముగా ఈలాగు ఆలోచించుదురు. అనగా ఎవ్వరు రక్షణ పొందుదురో, ఎవ్వరు నాశనమగుదురో దేవుడు ముందుగానే నిర్ణయించెను అనునది. ఈ అభిప్రాయములో స్వేచ్ఛాయుతమైన ఇష్టము లేక చిత్తమును గూర్చి తలంపు పూర్తిగా తీసివేయబడుచున్నది. దైవ లేఖనములు ఈలాగున ఎన్నడును బోధించి యుండలేదు. ముందుగా నిర్ణయించుటను బట్టి బైబిలు ఏమి బోధించునో చూతుము.

దేవుడు మనలను ఏర్పరచుకొనెను అనునది లేఖనము బోధించుచున్నది. ఈ తలంపు సరియైనది అని చెప్పుటకు తగిన యోగ్యమైన వాక్యము కావలెను. జగత్తు పునాది వేయబడక మునుపే దేవుడు కొందరిని ఏర్పరచుకొని విమోచించి, పశ్చాత్తాపపడి యేసునందు విశ్వాసముంచు సువార్తను నమ్ము వారిని తన యొద్దకు ఆకర్షించు కొనును. అయితే దేవుడు వారిని ముందుగానే ఎరిగియున్నాడు. వారు ***తమ సొంత స్వేచ్ఛాపూర్వకమైన తీర్మానము***

చొప్పున దేవుని వద్దకు ఆకర్షించబడిరి. దేవుడు ఎర్పరచుకొనిన ప్రజలను గూర్చి పౌలు వ్రాయునది చూడుడి,

> తాను ముందెరిగిన తన ప్రజలను దేవుడు విసర్జింపలేదు. ఏలీయాను గూర్చిన భాగములో లేఖనము చెప్పినది మీరెరుగరా? ప్రభువా, వారు నీ ప్రవక్తలను చంపిరి,నీ బలిపీఠములను పడగొట్టిరి, నేను ఒక్కడినే మిగలియున్నాను, నా ప్రాణము తీయజూచుచున్నారు అని ఇశ్రాయేలునకు విరోధముగా దేవుని యెదుట అతడు వాదించుచున్నాడు. అయితే దేవోక్తి అతనిలో ఏమి చెప్పుతున్నది? బయలుకు మోకాళ్ళూనని 7,000 మంది పురుషులను నేను శేషముగా ఉంచుకొని యున్నాను. ***అలాగుననే అప్పటి కాలమందు సహితము కృపయొక్క యేర్పాటు చొప్పున శేషము మిగిలి యున్నది*** (రోమా 11:2-5).

దేవుడు ఏలీయాతో చెప్పు మాటలు గమనించండి, “దేవుడు తన కొరకు 7000 మంది పురుషులను ఏర్పరచుకొని యున్నాడని చెప్పెను,” ఈ ఏడువేల మంది తమ హృదయములో అంతకుముందే ఒక తీర్మానము చేసికొనియుండిరి. “తాము బయలునకు మోకాళ్ళూనని” నిశ్చయించుకొనిరి. ***ఆ విధముగానే*** పౌలు చెప్పునది ఏమనగా ***దేవుని ఏర్పాటు ప్రకారము*** దేవుని యందు విశ్వాసముంచు యూదులలో కొంత శేషము ఆయన తన కొరకు ఉంచికొని యున్నాడు. అందుచేత మనము చెప్పగలిగినది ఏమనగా, దేవుడు నన్ను ఏర్పరచుకొనెను అయితే ఎవ్వరు ముందుగా తమ హృదయములో ఒక తీర్మానము చేసుకొనిరో అట్టి వారిని దేవుడు తన కొరకు ఏర్పరచుకొనియున్నాడు. యేసును నమ్మిన వారినందరిని రక్షించుకొనుట కొరకు ఏర్పచుకొని యున్నాడు. సృష్టికి పూర్వమే దేవుడు ఈ ప్రణాళికను సిద్ధపరచి ఉన్నాడు.

## దేవుని భవిష్యద్ జ్ఞానం

దేవుని కొరకు సరియైన తీర్మానము చేసుకొనువారిని దేవుడు ముందుగానే ఎరిగియున్నాడని లేఖన వాక్యములు బోధించుచున్నవి. పేతురు ఈలాగు వ్రాయుచున్నాడు,

> యేసు క్రీస్తు అపొస్తలుడైన పేతురు, ***తండ్రియైన దేవుని భవిష్యద్ జ్ఞానమును బట్టి ఏర్పరచబడిన వారికి వ్రాయునది*** (1 పేతురు 1:1-2).

దేవుని భవిష్యద్ జ్ఞానమును బట్టి మనము ముందుగానే ఏర్పరచుకొనబడి యున్నాము. పౌలు కూడా ముందుగా దేవుని నిర్ణయమును బట్టి ఏర్పరచుకొనబడిన విశ్వాసమును గూర్చి ఈలాగు వ్రాయుచున్నాడు:

> ఎందుకనగా తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్ఠుడగునట్లు దేవుడు ఎవరిని ముందుగా ఎరెగెనో వారు తమ కుమారునితో

> సారూప్యము గలవారగుటకు వారిని ముందుగా నిర్ణయించెను. మరియు ఎవ్వరిని ముందుగా నిర్ణయించెనో వారిని పిలిచెను. ఎవ్వరిని పిలిచెనో వారిని నీతిమంతులుగా తీర్చెను, ఎవ్వరిని నీతిమంతులుగా తీర్చెనో వారిని మహిమ పరచెను (రోమా 8:29-30).

యేసునందు విశ్వాసముంచునట్లు మనలను దేవుడు ముందుగానే ఎరిగి మనలను ఏర్పరచుకొనెను. ఆయన కుమారునితో సారూప్యముగల వాడగుటకు ఆయన ముందుగానే మనలను ఏర్పరచుకొనెను. వారు తిరిగి జన్మించి దేవుని బిడ్డలుగా, దేవుని కుటుంబములోనికి చేర్చబడియున్నారు. ఆయన నిత్య ప్రణాళికను అనుసరించి సువార్త ద్వారా ఆయన మనలను పిలిచెను. మనలను నీతిమంతులునుగా చేసెను. రాబోవు దేవుని రాజ్యములో ఆయన మనలను మహిమపరచును.

పౌలు మరియొక చోట వ్రాయుచు:

> మన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క తండ్రియగు దేవుడు స్తుతింపబడును గాక. ఆయన క్రీస్తునందు పరలోక విషయములలో ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదమును మనకనుగ్రహించెను. ఎట్లనగా తన ప్రియుని యందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపా మహిమకు కీర్తి కలుగునట్లు, తన చిత్త ప్రకారమైన దయాసంకల్పము చొప్పున, యేసు క్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై, మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకొని, మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడక మునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను (ఎఫెసీ 1:3-6).

ఆ సత్యమే ఇక్కడ కూడా వివరింపబడెను, మనము పశ్చాత్తాపపడి యేసును నమ్ముదమని ముందుగానే ఎరిగి యుండి దేవుడు మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకొనెను. యేసు క్రీస్తు ద్వారా దేవుని పరిశుద్ధమైన కుమారులగునట్లు జగత్తు పునాది వేయబడక మునుపే ఆయన మనలను ముందుగా నిర్ణయించుకొనెను.

బైబిలు బోధించు ఈ సత్యమును కొందరు దాని భావమును త్రిప్పివేసి మన రక్షణ విషయములో మనము తీర్మానించుకొనునది ఏమియు ఉండదు. ఈ తీర్మానము పూర్తిగా దేవునిదే. దీనిని వారు "ఎట్టి షరతులు లేని దేవుని నియామకము లేక దేవుని ఎంపిక" అని పిలుస్తారు. ఏవో కొన్ని షరతులను ఆధారము చేసుకొని చేయబడిన ఎంపిక కాదు. వారు చెప్పు విషయములు కొన్ని దీనమైనవిగా ఉండును. కొంతమంది వేదాంతులు చెప్పునది దేవుని యొక్క నిర్ణయమనునది అనగా ఎవరు రక్షింపబడవలయునో ఎవరు రక్షణ పొందలేక యుందురో దానిని గూర్చి ఎట్టి షరతులు లేని ఎంపిక అనగా ప్రజలు ఏమాత్రము వారి షరతులను సంపూర్తి చేయకుండను వారి పక్షముగా ఏ అర్హతలు లేకున్నను వారు దేవుని నమ్మవలెను. అనగా రక్షణ అనునది

పూర్తిగా వ్యక్తుల అదృష్టము మీదనే ఆధారపడి ఉన్నది. క్రూరుడును, అవినీతి పరుడును, వేషధారియు మానవులకు అర్థం కాని ఒక రాక్షసుని వంటి వాడు దేవుడు, అని కొందరు మాట్లాడుచుందురు. షరతులు లేని ఎంపిక దానిలో అది పరస్పర విరుద్ధ భావము కలిగియున్నది. ఎంపిక అను పదములోనే షరతులు కొన్ని ఉండి తీరవలయును. అది ఒక షరతు లేని ఎంపిక ఆయన యెడల అది ఏ మాత్రమును ఎంపికగా ఎంచబడదు. గాని అది పూర్తిగా అదృష్టము అను దాని మీదనే ఆధారపడియుండెను.

## ఒక పెద్ద చిత్ర పటము

ఇప్పుడు మనము ఒక పెద్ద చిత్రపటమును చూచుచున్నాము. మనమందరము పాపము చేయుదమని దేవునికి తెలియును మనము ఇంకను జన్మించక మునుపే మన విమోచన కొరకు ఆయన ఒక ప్రణాళికను సిద్ధపరచి యున్నాడు. అద్భుతమైన ప్రేమ, న్యాయము ఆయన ప్రణాళిక బయలు పరచుచున్నది. మన అందరి తరపున మనకు బదులుగా మన స్థానములో పాపము లేని దేవుని కుమారుడు మన పాపముల కొరకు ప్రాయశ్చిత్తార్థమైన బలిగాను అర్పణముగాను చనిపోవుట ముందుగా ఏర్పాటు చేయబడి యున్నది. మనము పాపము విషయమై పశ్చాత్తాపపడి మన పాపములు ఆయనను నమ్ముట వలన క్షమించబడి ఆయన కుమారుని వలె మనము ఉండుటకు దేవుడు ముందుగానే నిర్ణయించి ఉండెను. పౌలు చెప్పినట్లు, "ఇకను జీవించువాడను నేను కాదు, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు (గలతీ 2:20).

మనము తిరిగి జన్మించి దేవుని పిల్లలమైన తర్వాత ఒకానొక దినమున అక్షయమైన శరీరములు గలవారమై మనమొక పరిపూర్ణమైన చక్కటి సమాజము మధ్య నివసించుచు సేవచేయుచు ప్రేమించుచు అద్భుతమైన మన పరలోకపు తండ్రితో సహవాసము చేయుచు ఉందుము. అప్పుడు మనము ఒక నూతన భూమి యందు నూతన యెరూషలేములో నివసించుదుము. ఇదంతయు త్యాగపూరితమైన యేసు మరణము వలన సాధ్యపరచబడినది. దేవుని యొక్క ముందుగా నిర్ణయింపబడిన ప్రణాళికను బట్టి దేవునికి స్తోత్రము

## ప్రస్తుత ఈ జీవితము

దేవుని నిత్యప్రణాళిక మనము గుర్తెరిగిన పిమ్మట ఈ ప్రస్తుత కాలపు జీవితమును గూర్చిన పరిపూర్ణ భావము మనము అర్థము చేసుకొనగలము. ప్రతి వ్యక్తికి ఈ జీవితకాలము ఒక పరీక్ష కాలముగానే ప్రాధమికముగా ఉండును. నిత్యత్వములో దేవునితో కూడ దేవుని సొంత పిల్లలముగా జీవించు మహా భాగ్యము ఎంతో దీవెనకరముగా ఆనంద సంతోషములతో అనుభవింపగలుగునట్లు ప్రతి వ్యక్తి తన తీర్మనమును చేసుకొని వ్యక్తిగతంగా నిర్ణయించుకోవలయును. అటు పిమ్మట మారు మనస్సు పొంది పశ్చాత్తాపపడి ఆయన యందు విశ్వాసముంచినప్పుడు వారు ఉన్నత స్థితికి హెచ్చింపబడుదురు (లూకా 18:14). ***గనుక ఈ ప్రస్తుత జీవిత కాలము మనము భవిష్యత్తులో జీవింపబోవు జీవితమునకు ఒక పరీక్ష కాలమై యున్నది.***

ఈ ప్రస్తుత కాలమును ఆవరించి ఉన్న కొన్ని మర్మమైన సంగతులను

గ్రహించుకొనుట మనకెంతో సహాయకరముగా ఉండును. ఉదా: "సాతాను మరియు అతని దురాత్మలు ప్రజలను శోధించునట్లు ఎందుకు అనుమతి ఇవ్వబడింది?" అని ఆశ్చర్యముగా అనేకులు తలంచుదురు లేక "పరలోకమునుండి సాతాను బయటకు త్రోసివేయబడినప్పుడు భూమిపైకి అతడు వచ్చినట్లుగా అతనికెందుకు అనుమతి ఇవ్వబడినది?"

దేవుని ప్రణాళికలో కొన్ని కార్యములు చేయుటకు దేవుని ఉద్దేశ్యములో సాతానుకు కొన్ని సేవలు ఇవ్వబడినట్లు ఇప్పుడు మనము చూచుచున్నాము. మానవుని ఎదుట ఉన్న ఎంచుకొను రెండు విషయముల మధ్య సాతాను కూడా ఒక ప్రత్యామ్నాయమై ఉన్నాడు. ఒకవేళ కేవలము యేసును మాత్రమే సేవించుట అనునది ఒకేఒక్క అవకాశము అయిన యెడల వారికిష్టమున్నను లేకున్నను అందరూ యేసును మాత్రమే సేవించెదరు.

ఎన్నికలో ఏదో ఒక వ్యక్తి యొక్క అభ్యర్థిత్వమునకు ఓటు వేయవలసి వచ్చినచో ఏలాగు ఉండునో దేవుడు లేక సాతాను వీరిద్దరిలో ఎవరినో ఒకరిని ఎంచుకొనుట అలాగే ఉండును. అసలు ఎదుటి వ్యక్తి అభ్యర్థిత్వమే లేనప్పుడు ఏకగ్రీవముగా ఒక్క వ్యక్తినే ఎంపికి చేసుకొందురు. తన్ను ఓటు వేసి ఎన్నుకొనువారు అతడిని ప్రేమించువారైనను కాకపోయినను ఎదురుగా ఇంకొక పోటీదారుడు లేనందున అతడు ఏకగ్రీవముగా ఎన్నుకొనబడుట నిస్సందేహము. గనుక ప్రజలు గత్యంతరము లేక అతనికి ఓటు వేసి గెలిపింతురు. మనుష్యుల ఆత్మల కొరకు పోటీ పడువాడు వేరొకరు లేనట్లయితే దేవుని పరిస్థితి కూడా దాదాపు ఆ విధముగానే ఉండును.

మరియొక కోణము నుండి కూడా చూతుము. ఒకవేళ దేవుడు ఆదాము హవ్వలను ఏదెను వనములో ఏ విధమైన నిషేదాజ్ఞలు లేకుండా ఉంచినచో, అట్టి వాతావరణములో ఆదాము హవ్వలు కేవలము మరమనుషుల వలె (రోబట్స్) నామమాత్రముగానే జీవించుదురు. వారికి ఎంత మాత్రము ఆయనకు అవిధేయులగు అవకాశమే లేనందున వారు నిస్సంకోచముగా "మేము దేవునికే లోబడుటను కోరుకొనుచున్నాము" అని చెప్పవచ్చును.

అయితే ప్రాముఖ్యముగా "ఆదాము హవ్వలు నన్ను ప్రేమించుచున్నారని నేను ఎరుగుదును" అని దేవుడు చెప్పవచ్చును. దేవుని యెడల ఆదాము హవ్వల ప్రేమకు విదేయత విషయములో రుజువు పర్చవలసిన అవకాశమే లేనందున దేవుని యెడల వారికున్న ప్రేమ ఎట్టి విధముగాను పరీక్షింపబడలేదు. ***దేవునికి లోబడుట లేక అవిధేయత చూపుట అను నైతికి స్వేచ్ఛ దేవుడు వారికిచ్చి యుండినచో తద్వారా వారు లోబడుటయో లేక అవిధేయుత చూపుటయో బయలువడును***. అయితే దేవుడు ఎవరిని శోధింపడు (యాకోబు 1:13). ఆయన అందరిని పరీక్షించును (కీర్తన 11:5, సామె17:3). వారిని శోధించుటకు ఒక సాధనముగా సాతానుకు ఆయన అనుమతి ఇచ్చియున్నాడు. అలాగు సాతాను దేవుని నిత్య సంకల్పములో ఒక పనిముట్టుగా వాడబడుచున్నాడు.

## ఒక పరిపూర్ణ ఉదాహరణ

ప్రవక్తయేగాని కలలు కను వాడేగాని నీ మధ్యలేచి నీ యెదుట సూచక

క్రియలైనను మహత్కార్యమునైనను చేసి నీవు ఎరుగని యితర దేవతలను అనుసరించి పూజింతుము రమ్మని చెప్పిన యెడల అతడు నీతో చెప్పిన క్రియగాని మహత్కార్యముగాని సంభవించినను ఆ ప్రవక్త మాటలను కలలు కనువాని మాటలను వినకూడదు. ఏలయనగా మీరు మీ దేవుడైన యెహోవాను మీ పూర్ణ హృదయముతోను మీ పూర్ణ ఆత్మతోను ప్రేమించు చున్నారో లేదో తెలిసికొనుటకు మీ దేవుడైన యెహోవా మిమ్మును పరీక్షించుచున్నాడు (ద్వితీ 13:1-3).

ఆ అబద్ధ ప్రవక్తకు ఆ అద్భుతములు, సూచక క్రియలు చేయు అసాధరణ శక్తి దేవుడు అతనికిచ్చి యుండలేదు గాని సాతాను అతని కిచ్చి ఉండవచ్చును. అయినను దేవుడు సాతానుకు అనుమతినిచ్చి అతనిని శోధించుటకును ప్రజల హృదయములలో వాస్తవముగా దేవుని పట్ల వారికి గల అభిప్రాయములను తెలుసుకొనుటకు దేవుడు సాతానును వాడుకొని యున్నాడు.

ఇదే సూత్రము న్యాయాధిపతులు 2:21-3:8 వాక్య భాగములో కూడా వివరింపబడి యున్నది. తన చుట్టు ఉన్న రాజ్యములను ఇశ్రాయేలుకు వ్యతిరేకముగా ప్రవర్తించుటకు ఇశ్రాయేలు ప్రజలు దేవునికి లోబడుదురో లేదో తెలుసుకొనుటకు దేవుడు ఆ అన్యజనాంగమును ఇశ్రాయేలును శోధించుటకు వాడుకొనెను. అపవాది చేత శోధించబడుటకు ప్రభువైన యేసు అరణ్యములోనికి కొనిపోబడెను (మత్తయి 4:1). అలాగు యేసు దేవుని వలన కూడ పరీక్షింపబడెను. ఎందుకనగా ఆయన పాపము లేని వాడుగా నిష్కలంకుడుగా ఆయా శోధనలచేత పరీక్షింపబడి దేవుని వద్దకు ఏర్పాటు చేయబడిన ఏకైక మార్గముగా పాపరహితుడుగా ఉండునట్లుగా యేసు శోధింపబడెను.

## శోధన విషయమై నిందించబడుటకు కేవలము సాతానే దానికి మూలమని చెప్పరాదు

సువార్త సత్యము వారు గ్రహించకుండా అత్యధిక సంఖ్యాకులైన ప్రజలను వారి మనస్సునకు గ్రుడ్డితనము కలుగజేసి సాతాను ఇప్పటికే లోకములో కోట్లాది మనుష్యులను మోసం చేసి ఉన్నాడు. కాని అలాగు సాతాను ఏ కారణము లేకుండా ఏ ఒక్కరిని గ్రుడ్డివారిగా చేసి ఉండడు. సత్యమును నమ్ముటకు ఎవరు నిరాకరింతురో మోసపర్చబడుటకు ఎవరు సులభముగా అనుమతించుదురో అట్టివారిని సాతాను సునాయసముగా మోసంచేయును.

వారి మనస్సులు గ్రహింపు శక్తి అంధకారమయి పోవుటకు వారి అజ్ఞానమే కారణమని పౌలు ఎఫెసీ 4:18లో తెలియజేయుచున్నాడు. కాని వారి యొక్క గ్రహింపు శక్తి అంధకారమై అజ్ఞానముతో నింపబడుటకు మూలమైన కారణము ఒకటున్నదని పౌలు బయలు పర్చుచున్నాడు.

కాబట్టి అన్యజనులు నడుచుకొనునట్లు మీరికమీదట నడుచుకొనవలదని ప్రభువు నందు సాక్షమిచ్చుచున్నాను. వారైతే

> అంధకారమైన మనస్సు గలవారై, తమ హృదయ కాఠిన్యము వలన తమలో నున్న అజ్ఞానము చేత దేవుని వలన కలుగు జీవములోనుండి, వేరుపరచబడిన వారై, తమ మనస్సునకు కలిగిన వ్యర్థత ననుసరించి నడుచుకొనుచున్నారు. వారు సిగ్గులేనివారై యుండి నానా విధమైన అపవిత్రతను అత్యాశతో జరిగించుటకు తమ్మును తాము కాముకత్వమునకు అప్పగించుకొనిరి (ఎఫెసీ 4:17-19).

రక్షణ పొందని వారు కేవలము దురదృష్టమైన ప్రజలు కాదు. సాతాను కుయుక్తి చేత మోసగించబడిన వారే బహు దు:ఖకరమైన స్థితిలో ఉన్నారు. లేదా వారు తమ పాపము చేత దేవునికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేసి తమ హృదయముల కాఠిన్యము వలన మోసములోను, అజ్ఞానములోను నిలిచి ఉండ వలెనని ఇష్టపూర్వకముగా కోరుకొను వారై యున్నారు.

ఏ మనుష్యుడును ఇట్టి మోసకరమైన దుస్థితిలో ఉండవలెనని కోరుకొనకూడదు. మన సొంత జీవితములలోనే దానికి రుజువును చూచుచున్నాము. మనము దేవుని సమీపించుకొలది మన హృదయములు మెత్తనివై మృదువైనవిగా మార్చబడుచూ ఉండును. అందువలన సాతాను యొక్క మోసము నుండి మనము తప్పించుకొనవచ్చును.

క్రీస్తు వేయ్యేళ్ళ పరిపాలనలో తుదకు సాతాను బంధించబడతాడు, అప్పుడు సాతాను ఎవరి మీదను తన ప్రభావము చూపించజాలడు:

> అతడు ఆదిసర్పమును అనగా అపవాదియు సాతానును అను ఆ ఘటసర్పమును పట్టుకొని వెయ్యి సంవత్సరములు వానిని బంధించి అగాధములో పడవేసి ఆ వెయ్యి సంవత్సరములు గడుచువరకు ఇక జనములను మోసపరచకుండు నట్లుగా అగాధమును మూసి దానికి ముద్రవేసెను, అటు పిమ్మట వాడు కొంచెము కాలము విడిచిపెట్టబడవలెను (ప్రకటన 20:2-3).

**జనములను మోసపుచ్చిన** అనుమాటలను బట్టి సాతాను ఏ విధముగా తన దుష్ట ప్రభావము చూపినాడో గమనింపవలెను. ఎప్పుడైతే అతడు బంధించబడినాడో ఇంకా అతడు ఏ మాత్రమును మోసపుచ్చ లేకుండెను. ఒకసారి అతడు విడిచి పెట్టబడినప్పుడు అతడు మరలా జనములను మోసపుచ్చుటకు మొదలు పెట్టును:

> వెయ్యి సంవత్సరములు గడచిన తరువాత సాతాను తానున్న చెరలోనుండి విడిపించబడును. భూమి నలుదిశలయందుండు జనములను, లెక్కకు సముద్రపు ఇసుకవలె ఉన్న గోగు మాగోగు అనువారిని మోసపరచి వారిని యుద్ధమునకు పోగుచేయుటకై వాడు బయలుదేరును. వారు భూమి యందంతట వ్యాపించి, పరిశుద్ధుల శిబిరమును ప్రియమైన పట్టణమును ముట్టడివేయగా పరలోకములో

నుండి అగ్ని దిగివచ్చి వారిని దహించెను (ప్రకటన 20:7-9).

ఈ కొద్ది కాలము కొరకు దేవుడు సాతానును ఎందుకు వదిలిపెట్టవలసి వచ్చెను? కారణమేమనగా క్రీస్తు వెయ్యేళ్ళ పరిపాలనలో ఆయన పరిపాలనను పైకి ఒప్పుకొనుచుండినను, లోపట వారి అంతరంగముల యందు క్రీస్తు పట్ల వారికి గల ద్వేషం, కోపము వెలుపటికి చూపించబడవలసి వచ్చుటకును వారి హృదయాంతరంగముల యందు సాతాను పట్ల వారికున్న అభిమానము విధేయత స్పష్టముగా బయటపడుటకు అటు పిమ్మట క్రీస్తు అంగీకరించని వారందరిని సరియైన తీర్పు విధించుటకును మనుష్యులకు పెట్టబడిన చివరి పరీక్ష ఇదియే.

ఈ కారణముల వలననే నేటి దినములలో కూడా సాతాను ఈ భూమిలో కూడా తన దుష్ట ప్రభావము కనపరచునట్లు అనుమతింపబడియున్నాడు. ఎవరు క్రీస్తును తమ అంతరంగములో ద్వేషించుదురో వారు బయలు పరచబడి న్యాయతీర్పులో నిలబడి యుందురు. సాతాను వలన ఇకనే మాత్రము తన ఉద్దేశ్యము నెరవేర్చబడుటకు ఉపయోగకరంగా లేనప్పుడు, మోసపుచ్చువాడైన సాతానును నిరంతరము మండుచుండు అగ్నిగుండములో ఎల్లప్పుడు కాలుచుండుటకు బాధించబడుటకు త్రోసివేయబడును (ప్రకటన 20:10).

## రానైయున్న భవిష్యద్ ప్రపంచం కొరకు సిద్ధపాట్లు

నీవు మారు మనస్సు పొంది పశ్చాత్తాపపడి సువార్తను నమ్మిన యెడల నీ జీవితములో అత్యంత ప్రాముఖ్యమైన పరీక్షలందు నీవు విజయము పొందియున్నావు. అయినప్పటికి నీవు దేవుని యెడల భక్తి విశ్వాసము కలిగి యున్నావో లేదో అను దానిని నిర్ణయించుటకు అప్పుడప్పుడు కొన్ని పరీక్షలు నీవు పొందవలసి ఉన్నావని మరచి పోకూడదు. ఎవరైతే ''విశ్వాసమందు నిలకడగా''ఉందురో వారు దేవుని యెదుట ''పరిశుద్ధులును, నిర్దోషులునై'' యుండునట్లుగా నిలువబెట్టబడుదురు (కొలస్స 1:22-23).

ఇదియు కాకుండా దేవుని వాక్యములో తెలుపబడిన ప్రకారము ఒకానొక దినమందు మనము దేవుని న్యాయ పీఠము ఎదుట నిలువబడి ఉందుము, భూమిపై దేవుని యెడల మనము ఎట్టి విదేయతను కనబరచి యుందుమో అట్టిదానిని బట్టి ప్రతీ ఒక్క వ్యక్తిని ఆయన తగినట్లుగా బహుమాన మిచ్చి సత్కరించును. కనుక దేవుని రాజ్యములో మనకొరకు ప్రత్యేకమైన బహుమానములు పొందునట్లుగా దానికి యోగ్యమైన రీతిగా మన జీవితములు కూడా ఎల్లప్పుడును అవి పరీక్షింపబడుచూనే ఉండును. పౌలు రోమీయులకు వ్రాయుచు,

> అయితే నీవు నీ సహోదరునికి తీర్పు తీర్చనేల? నీ సహోదరుని నిరాకరింపనేల? ***మనమందరము దేవుని న్యాయ పీఠము ఎదుట నిలుతుము***. నాతోడు, ప్రతి మోకాలును నా యెదుట వంగును, ప్రతి నాలుకయు దేవుని స్తుతించును అని ప్రభువు చెప్పు చున్నాడు అని వ్రాయబడియున్నది కనుక ***మనలో ప్రతివాడును తన్ను గురించి దేవునికి లెక్క యొప్పగింపవలెను*** (రోమా 14:10-12).

ఎందుకనగా తాను జరిగించిన క్రియలచొప్పున, అవి మంచివైనను

సరే చెడ్డవైనను సరే, దేహముతో జరిగించినవాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు మనమందరమును క్రీస్తున్యాపీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును (2 కొరింథీ 5:10).

కాబట్టి సమయము రాకమునుపు, అనగా ప్రభువు వచ్చు వరకు, దేనిని గూర్చియు తీర్పు తీర్చకుడి. ఆయన అంధకారమందలి రహస్యములను వెలుగులోనికి తెచ్చి **హృదయములలోని ఆలోచనలను బయలు పరచునప్పుడు**, ప్రతి వానికిని తగిన మెప్పు దేవునివలన కలుగును. (1 కొరంథీ 4:5).

## బహుమానములు ఏవైయుండును

యేసు పట్ల భక్తి వారి ప్రేమ ఎంత వరకు కలిగియుందురో అట్టి దానిని బట్టి వారికి బహుమానములు ఇవ్వబడును.

దేవుని వాక్యము నందు రెండు విధములైన బహుమానములు కనబడుచున్నవి. దేవుని మన మెప్పు మరియు ఆయనకు సేవ చేయుటకు మరింత ఎక్కువైన అవకాశము ప్రభువైన యేసు చెప్పిన ఉపమానములో దూరదేశమునకు ప్రయాణమై వెళ్ళిన ఘనుడైన ఒకని గూర్చి వ్రాయబడి ఉన్నది:

రాజకుమారుడొక రాజ్యము సంపాదించుకొని మరల రావలెనని దూరదేశమునకు ప్రయాణమై తన దాసులను పదిమందిని పిలిచి వారికి పది మీనాలనిచ్చి- నేను వచ్చు వరకు వ్యాపారము చేయుడని వారితో చెప్పెను. అయితే అతని పట్టణస్థులతని ద్వేషించి - ఇతడు మమ్మునేలుట మా కిష్టము లేదని అతని వెనుక రాయబారము పంపిరి. అతడా రాజ్యము సంపాదించుకొని తిరిగి వచ్చినప్పుడు ప్రతివాడును వ్యాపారము వలన ఏమేమి సంపాదించెనో తెలిసికొనుటకై తాను సొమ్మిచ్చిన దాసులను తన యొద్దకు పిలువుమని ఆజ్ఞాపించెను. మొదటి వాడాయన యెదుటికి వచ్చి- అయ్యా, నీ మీనా వలన పది మీనాలు లభించెనని చెప్పగా అతడు- భళా, మంచి దాసుడు, నీవు ఈ కొంచెములో నమ్మకముగా ఉంటివి గనుక పది పట్టణముల మీద అధికారివై యుండుమని వానితో చెప్పెను. అంతట రెండవ వాడు వచ్చి - అయ్యా నీ మీనా వలన అయిదు మీనాలు లభించెననగా అతడు - నీవును అయిదు పట్టణముల మీద ఉండుమని అతనితో చెప్పెను. అంతట మరియొకడు వచ్చి - అయ్యా, యిదిగో నీ మీనా, నీవు పెట్టని దానిని ఎత్తికొనువాడవును, విత్తని దానిని కోయువాడునైన కఠినుడవు గనుక, నీకు భయపడి దీనిని రూమాలున కట్టి ఉంచితినని చెప్పెను. అందుకతడు, చెడ్డ దాసుడా, నీ నోటి మాటను బట్టియే

నీకు తీర్పు తీర్చుదును, నేను పెట్టనిదానిని ఎత్తు వాడను, విత్తని దానిని కోయువాడనునైన కఠినుడనని నీకు తెలిసియుండగా నీ వెందుకు నా సొమ్ము సాహుకారుల యొద్ద నుంచలేదు? అట్లు చేసి యుండిన యెడల నేను వచ్చి వడ్డితో దానిని తీసికొందునే అని వానితో చెప్పి - వీని యొద్దనుండి ఆ మినా తీసివేసి పది మినాలు గలవాని కియ్యుడని దగ్గర నిలిచిన వారితో చెప్పెను. వారు - అయ్యా, వానికి పది మినాలు కలవే అనిరి. అందుకతడు - కలిగిన ప్రతివానికి ఇయ్యబడును, లేని వాని యొద్ద నుండి వానికి కలిగినదియు తీసివేయబడునని మీతో చెప్పుచున్నాను మరియు నేను తమ్మును ఏలుటకు ఇష్టము లేని నా శత్రువులను ఇక్కడికి తీసుకొని వచ్చి నా యెదుట సంహరించుడని చెప్పెను (లూకా 19:12-27).

ప్రస్తుతము భూమియందు కనబడుకున్నను ఇక మీదటికి త్వరలో రానైయున్న యేసు క్రీస్తు ప్రభువే ఈ వృత్తాంత మందు పేర్కొనబడిన రాజకుమారుడై యున్నాడు. యేసు రెండవ సారి తిరిగి వచ్చినప్పుడు మనకు అప్పగించబడిన వరములు,శక్తి సామర్థ్యములు సేవ పరిచర్యలు ఆయన మనకిచ్చిన అవకాశములు ఒక్కొక్కరికి పంచి ఇచ్చిన 'మినా' ఆ ఉపమానము లో వలె మనలో ప్రతి ఒక్కరము ఆయనకు బాధ్యతతో లెక్క ఒప్పగించవలసిన వారమై యున్నాము. మనము సంపూర్ణ నమ్మకత్వమును కనబరిచినచో మనము దేవుని వలన మెప్పును మాత్రమే కాక ఆయన భూమిపై జరిగించు రాజ్య పరిపాలన విషయమై సహాయము చేయు నిమిత్తము మనము కూడా ఆయన వలన అధికారము పొందిన వారమై ఆయన కొరకు సేవచేయు మరియొక్క అవకాశము మనము పొందుదుము (2 తిమోతి 2:12, ప్రకటన 2:26-27; 5:10; 20:6). ఉపమానములో వలె నమ్మకమైన సేవకులు ఆయా పట్టణముల మీద అధికారులై ఆయన పరిపాలనా వ్యవహారములను పర్యవేక్షణ చేయు అవకాశము కూడా అనుగ్రహించబడును.

## మనపట్ల న్యాయమైన భవిష్యత్తు తీర్పు

మన పట్ల న్యాయమైన భవిష్యత్తు తీర్పు గూర్చి యేసు ఈ క్రింది ఉపమానములో తెలియ జెప్పెను:

ఏలయనగా పరలోక రాజ్యము ఒక ఇంటి యజమానుని పోలియున్నది. అతడు తన ద్రాక్షతోటలో పని వారిని కూలికి పెట్టుకొనుటకు ప్రొద్దున బయలుదేరి దినమునకు ఒక దేనారము చొప్పున పనివారితో ఒడబడి, తన ద్రాక్షతోటలోనికి వారిని పంపెను. తరువాత అతడు దాదాపు తొమ్మిది గంటలకు వెళ్ళి సంత వీధిలో ఊరక నిలిచియున్న మరి కొందరిని చూచి - మీరును నా ద్రాక్షతోటలోనికి వెళ్ళుడి, యేమి న్యాయమో అది మీ కిత్తునని వారితో చెప్పగా వారును వెళ్ళిరి. దాదాపు పండ్రెండు గంటలకును, మూడు

గంటలకును, అతడు మరల వెళ్ళి, ఆలాగే చేసెను. తిరిగి దాదాపు అయిదు గంటలకు వెళ్ళి మరి కొందరు నిలిచియుండగా చూచి - ఇక్కడ దినమంతయు మీరెందుకు ఊరకనే నిలిచియున్నారని వారిని అడుగగా వారు ఎవడును మమ్మును కూలికి పెట్టుకొన లేదనిరి. అందుకతడు - మీరును నా ద్రాక్ష తోటలోనికి వెళ్ళుడనెను. సాయంకాలమైనప్పుడు ఆ ద్రాక్షతోట యజమానుడు తన గృహనిర్వహకుని చూచి - పని వారిని పిలిచి, చివర వచ్చిన వారు మొదలు కొని మొదట వచ్చిన వారివరకు వారికి కూలి ఇమ్మని చెప్పెను. దాదాపు అయిదు గంటలకు కూలికి కుదిరిన వారు వచ్చి ఒక్కొక దేనారము చొప్పున తీసికొనిరి. మొదటి వారు వచ్చి తమకు ఎక్కువ దొరుకుననుకొనిరి, గాని వారికిని ఒక్కొక్క దేనారము చొప్పుననే దొరకెను. వారది తీసుకొని - చివర వచ్చిన వీరు ఒక్క గంట మాత్రమే పనిచేసినను, పగలంతయు కష్టపడి యెండ బాధ సహించిన మాతో వారిని సమానము చేసితివే అని ఆ యింటి యజమానుని మీద సణుగుకొనిరి. అందుకతడు వారిలో ఒకని చూచి - స్నేహితుడా, నేను నీకు అన్యాయము చేయలేదే, నీవు నా యొద్ద ఒక దేనారమునకు ఒడబడలేదా? నీ సొమ్ము నీవు తీసుకొని పొమ్ము నీ కిచ్చినట్టే కడపట వచ్చిన వీరికిచ్చుటకును నా కిష్టమైనది; నా కిష్టమువచ్చినట్టు నా సొంత సొమ్ముతో చేయుట న్యాయము కాదా? నేను మంచి వాడనైనందున నీకు కడుపు మంటగా ఉన్నదా అని చెప్పెను. ఈ ప్రకారమే కడపటి వారు మొదటి వారగుదురు. మొదటి వారు కడపటి వారగుదురు (మత్తయి 20:1-16).

దేవుని సేవకులైన వారందరూ ఒకే విధమైన బహుమానమును పొందుదురని యేసు ఈ ఉపమానాల ద్వారా బోధించుట లేదు. ఎందుకనగా అట్టిది కొంచెము అన్యాయముగానే అగుపించును. అయితే ఇతర వాక్య భాగములలో ఉదహరింపబడిన విషయములకు ఇది వ్యతిరేకముగా ఉండును, ఉదా: (లూకా 19:12-27; 1 కొరింథీ 3:8).

యేసు వారి బోధ ప్రకారము దేవుని సేవకులకు బహుమానములు ఇవ్వబడుట వారు ఏవేవి దేవునికి చేసితిరో దాని ఆధారముగా కాక ఎంత అవకాశము దేవుని కొరకు పనిచేయుటకు దేవుడు వారికిచ్చెనో అను దానిపై ఆధారపడి ఆయన బహుమానములిచ్చును. ద్రాక్ష తోట యజమాని ఎక్కువ అవకాశము ఇచ్చి ఉండిన యెడల ఒక్క గంట మాత్రమే వచ్చి పనిచేసిన వారు రోజంతా పనిచేసి ఉందురు. ఒక్క గంట మాత్రమే పనిచేయుటకు అవకాశము ఇవ్వబడినను వారికిచ్చిన కూలి దినమంత పనిచేయుటకు అవకాశము ఇవ్వబడిన వారికి అదే కూలి సమానముగా ఇవ్వబడెను.

ఏది ఏమైనప్పటికిని దేవుడు వివిధములైన సేవా అవకాశములను తన సేవకులైన వారి కందరికి దేవుడు అనుగ్రహించుచునే ఉండును. విశేషమైన ఆత్మీయ వరములతో వేలకొలది ప్రజలకు దేవుని ఆశీర్వాదములు స్వస్థత రక్షణ మున్నగునవి ఇచ్చుటకు ఎంతో గొప్పవైన అవకాశములను దేవుడు కొంతమందికి అనుగ్రహించును. మరికొంత మందికి తక్కిన అవకాశములు, కొద్దిపాటి వరములు, ఇచ్చుచూ ఉండును. అయినప్పటికిని దేవుడు వారికిచ్చిన వరములను అవకాశములను వినియోగించుటలో వారు కనబరచు నమ్మకత్వమునకు తగినట్లుగా ఆయన వారికి సమానమైన బహుమానము ఇవ్వవచ్చును.[71]

## ముగింపు

దేవునికి విధేయులగుట కంటే ప్రాముఖ్యమైనది ఏదియు లేదని ఒకానొక దినమున అందరు గ్రహించుదురు. బుద్ధిగలవారు దానిని గ్రహించి తదనుగుణముగా వారు ప్రవర్తించుచునే ఉందురు:

> ఇదంతయు వినిన తరువాత తేలిన ఫలితార్థమిదే, దేవుని యందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడలను అనుసరించి నడుచుచుండవలెను, మానవ కోటికి ఇదియే విధి. గూఢమైన ప్రతి అంశమును గూర్చి దేవుడు విమర్శ చేయునప్పుడు ఆయన ప్రతి క్రియను అది మంచిదే గాని చెడ్డదే గాని తీర్పులోనికి తెచ్చును (ప్రసంగి 12:13-14).

శిష్యత్వము నేర్పించు దైవ సేవకుడు తన హృదయపూర్తిగా దేవునికి లోబడి ఈలాగు చేయుటకు శిష్యునికి స్ఫూర్తిని, ప్రేరణను తాను చేయుదానంతటను బట్టి కలిగించును.

మన భవిష్యత్తు తీర్పును ఈ అంశమును గూర్చి మరింత వివరముగా గ్రహించుటకు గాను ఈ క్రింది వాక్యమును చూడుడి: మత్తయి 6:1-6, 16-18; 10:41-42; 12:36-37; 19:28-29; 25:14-30; లూకా 12:2-3; 14:12-14; 16:10-13; 1 కొరింథీ 3:5-15; 2 తిమోతి 2:12; 1 పేతురు 1:17; ప్రకటన 2:26-27; 5:10, 20:6.



[71]ఈ ఉపమానము ఏమి బోధించుట లేదు అనగా తమ యౌవన కాలమందే మారు మనస్సు పొంది, పశ్చాత్తాపపడి క్రీస్తును నమ్మి అనేక సంవత్సరములు దీర్ఘ కాలపు సేవ జరిగించిన వారికి కలుగు బహుమానము, తమ జీవిత కాలమంతయు వ్యర్థముగా గడిపి వృద్ధాప్యములో చివరి దినములలో క్రీస్తును నమ్మి పశ్చాత్తాపపడి కేవలము ఒక సంవత్సర కాలమట్టుకే దేవుని సేవచేయువారికిని సమానమైన ఒకే విధమైన బహుమానము ఏ మాత్రము ఇవ్వబడదని గ్రహించవలెను. ప్రతి వానికి దేవుడిచ్చు అవకాశము మీద ఆధారపడి వారికి ప్రతిఫలమిచ్చుట అంత న్యాయసమ్మతమైనది కాదు. ఎందుకనగా మారు మనస్సు పొంది పశ్చాత్తాపడుటకు దేవుడు వారికెంతో ఎక్కువ అవకాశము ఇచ్చెను. ఇలాగున ఎవరు ఎక్కువ కాలము దేవుని కొరకు సేవ చేయుదురో వారు తక్కువ కాలము కొద్ది సేవ చేసిన వారి కంటే గొప్పదైన బహుమానము పొందుదురు.